

మల్హార్: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

# అభివృద్ధి, పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి..

- బీఆర్ఎస్‌లో చేరిన ముదిరాజ్ సంఘం, కాంగ్రెస్‌నాయకులు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

మల్హార్, అక్టోబర్19: మంథని నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికల పర్వం కొనసాగుతున్నది. మలహర్‌రావు మండలం తాడిచర్ల గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు బుధవారం రాత్రి రైతుబంధు సమితి మండల ఆధ్యక్షుడు గోనె శ్రీనివాస్‌రావు, పార్టీ మండల ఆధ్యక్షుడు కుంభం రాఘవారెడ్డి ఆధ్వర్యంలో కారుపాకల శంకర్, ఆకుల నారాయణ, భువనగిరి శంకర్, ఆకుల విజయ్‌కుమార్, ఆకుల నారాయణ, కారుపాకల ఓదెలు, పిట్టల రాజయ్య, సుంకరి చంద్రయ్య, గోసుకుల సమ్మయ్య, నూతి శ్రీనివాస్ సుమారు 20 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు, మంథని నియోజకవర్గంలో పుట్ట మధు చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. వారి వెంట పార్టీ నాయకులు కారుపాకల మొగిలి, కేసారాపు బాలయ్య, కార్యకర్తలు ఉన్నారు. అనంతరం దుబ్బపేటలో లంబాడీ తండాలో గిరిజనులు నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో పుట్ట మధు పాల్గొన్నారు. వారు పూలు చల్లి మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీరా ప్రమిలా రాజునాయక్, పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, రైతుబంధు సమితి మండల ఆధ్యక్షుడు గోనె శ్రీనివాస్‌రావు, సింగిల్ విండో చైర్మన్ మల్క ప్రకాశ్‌రావు, మంథని మార్కెట్ డైరెక్టర్ అజ్మీరా సమ్మయ్యనాయక్, నాయకులు కోట రవి, తాజుద్దీన్, బాలజీ, నాగేశ్వరరావు, పీ నర్సయ్య, తండా పెద్దలు ఏ లక్ష్మణ్‌నాయక్, రాజునాయక్, శ్యామల్‌సింగ్, బీ రవీందర్, ఏ సారయ్య, సురేశ్ పాల్గొన్నారు.

***బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు***

మహాముత్తారం: మండలంలోని స్తంభంపల్లి పీకే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో మందారపు మోగిలి, జరుపుల రఘురాం, సూదుల ధనుంజయ్, కోడి శ్రీనివాస్, రాజు, గంప సమ్మయ్య, చీపురు నగేశ్, గుండపు శేఖర్, గుంటి సూరయ్య, జరుపుల రాము, మంజుల, యశోద ఉన్నారు. అదేవిధంగా బోర్లగూడెంలో హెమాసాత్ మహారాజ్ ఆలయం వద్ద బోగ్‌బండారో కార్యక్రమానికి పుట్ట మధు హాజరయారు. అనంతరం మహాముత్తారానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరడంతో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మహాముత్తారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు, మాజీ జడ్‌పీటీసీ మందల రాజిరెడ్డి, కాటారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాధారపు స్వామి, పార్టీ అధికార ప్రతినిధి బాలాజీ, మండల యూత్ అధ్యక్షుడు జాటోత్ జైపాల్‌నాయక్, నాయకులు జగపతి నాయక్, కొండాల్‌రెడ్డి, స్తంభంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు పూజారి వెంకటరాజం, ఉపాధ్యక్షుడు మానేటి మహేందర్, రైతుబంధు సమితి కన్వీనర్ చిర్ర లక్ష్మణ్, మహిళా ఉపాధ్యక్షురాలు మానేటి రమ, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడిపల్లి సతీశ్, మండల కార్మిక విభాగం ఉపాధ్యక్షుడు చింతల మనోహర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ కార్యాలయాలు

***కలెక్టరేట్‌లో వివిధ శాఖల కార్యాలయాలను ప్రారంభించిన కలెక్టర్ భవేశ్ మిశ్రా***

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 19: నూతన కలెక్టరేట్‌లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్‌లో వివిధ శాఖలకు సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వివిధ శాఖల కార్యాలయాలకు చేరుకోవడానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు చాలా ఇబ్బందులు పడే వారని, నూతన కలెక్టర్ కార్యాలయం నిర్మాణంతో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట నుంచి పని చేస్తాయన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సక్రమంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



డీఆర్డీవో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

# ఆశీర్వదించి.. అభివృద్ధికి పట్టం కట్టండి

- మండల సమగ్ర అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించా
- జన్మనిచ్చిన చెల్పూర్‌లోని ప్రతి ఒక్కరూ నా తోబుట్టువే..
- రూ. 10కోట్లతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేశా
- నియోజకవర్గానికి ఆదర్శంగా మెజార్టీ ఉండాలి
- కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



రేగొండ : పాటల సీడీని ఆవిష్కరిపస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

గణపురం, అక్టోబర్ 19: రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి.. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధికి పట్టం కట్టాలని భూపాలపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వెంకటేశ్వర్లపల్లి, పరశురాంపల్లి, ధర్మారావుపేట, బస్వరాజుపల్లి, గొల్లపల్లి, లక్ష్మారెడ్డిపల్లి, గాంధీనగర్, మైలారం, బుర్రకాయలగూడెం, గణపురం, చెల్పూర్, గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 'నాకు జన్మనిచ్చిన ఊరు చెల్పూర్‌లోని ప్రతి ఒక్కరూ నా తోబుట్టువులుగా భావించి గ్రామానికి అనేక నిధులను సమకూర్చి అభివృద్ధి పథంలో ఉంచామన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత స్థానిక నాయకుల సహకారం, సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో మండలంలోని గ్రామాలతోపాటు చెల్పూర్ గ్రామాన్ని ప్రత్యేకంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నామన్నారు. నాయకులు, కార్యకర్తలు నిర్మోహమాటంగా ఓటు అడిగే హక్కు ఉందని, అభివృద్ధి చేసిన పార్టీని ఆదరించేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో మండలంలోని ప్రతి ఒక్కరూ అభ్యర్థిగా భావించి ప్రజల వరకు వెళ్లి ఓట్లు అడగాలని కోరారు. గత 10 ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి పట్టణాలకు దీటుగా పల్లెలను తయారు చేసుకున్నామని తెలిపారు. సమైక్య పాలనలో కరువు కాటకాలు, సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. మేనిఫెస్టోలోని పథకాలను పూర్తిస్థాయిలో ప్రజలకు చేరేలా విస్తృత పర్యటనలు, ప్రచారాలు నిర్వహించాలన్నారు. భూపాలపల్లి పట్టణానికి అతి సమీపంలో ఉన్న గ్రామం అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తున్న గ్రామమని, అతిపెద్ద గ్రామంలో అత్యధిక మెజార్టీ వచ్చేలా ప్రచారం చేయాలని దిశానిర్దేశం చేశారు. అన్ని వర్గాల ప్రజలను సమదృష్టితో చూస్తూ ప్రజలకు అవసరమైన అనుకూలమైన పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని, తెలంగాణ నలుమూలల తెలిసిన వ్యక్తిగా మేనిఫెస్టో ప్రవేశపెట్టారని, ప్రతి అంశం అమలుకు ఆమోదయోగ్యంగా ఉంది కాబట్టే ప్రజలు బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలన్నారు. సమావేశంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్‌రెడ్డి, సర్పంచులు నడిపెల్లి మధుసూదన్ రావు, నారగాని దేవేందర్‌గౌడ్, చెరుకు కుమారస్వామి, తోట మానసా శ్రీనివాస్, ఆగమ్మ, అరుణా తిరుపతిరావు, రజితా బాబు, ఎంటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గణపురం: ఆత్మీయ సమావేశానికి హాజరైన కార్యకర్తలు

***బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక***

పరశురాంపల్లి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ యూత్ కార్యకర్తలు ఉడుత రాజేంద్రప్రసాద్, బాలరాజు, హనుమాండ్ల రాజు, కార్తీక్, శ్రీనివాస్, పీ దేవేందర్, సీహెచ్ దేవేందర్, పున్నం, ఈ గణేశ్, శరత్, యూ గణేశ్, సంజయ్, చంద్రమౌళి, కిరణ్, శ్రావణ్, రాజు, శ్రీదర్, రవి చేరారు. వారికి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే వెంకటేశ్వర్లపల్లి, గాంధీనగర్ నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు.

***పాటల సీడీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే***

రేగొండ: అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి విజయం కోరుతూ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పట్టెం శంకర్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్మించిన పాటల సీడీని ఘనపురం మండల కేంద్రంలో గురువారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో రేగొండ మండల బీఆర్ఎస్ ఆధ్యక్షుడు అంకం రాజేందర్, నాయకులు సామాల పాపిరెడ్డి, గంపల లింగయ్య, సురేందర్ పాల్గొన్నారు.

# అవకాశమివ్వండి.. అభివృద్ధి చేస్తా

- సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం
- కాంగ్రెస్ నాయకులు ములుగుకు ఏం చేశారు?
- ఆదివాసీలను అవమానించిన మీకు ఓటు అడిగే హక్కు లేదు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి



సమావేశంలో మాట్లాడుతున్న బడే నాగజ్యోతి

వెంకటాపూర్, అక్టోబర్ 19: సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నదని, తనకు ఒక్క అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యాతి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సీఎం కేసీఆర్ రైతుబంధు పెట్టుబడి సాయం అందించి రైతుల పాలిట దేవుడు అయ్యారని, ములుగులో మెడికల్ కాలేజీ ఇచ్చారని, ప్రతి మండలానికి దవాఖాన కట్టించి కార్పొరేట్ స్థాయిలో వైద్య అందిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలు తెలిసిన కేసీఆర్‌నే గెలిపిస్తారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రతి ఒక్కరూ ఇల్లు కట్టుకున్న తర్వాతనే తాను ఇల్లు కట్టుకుంటానని, తనను ఆశీర్వదిస్తే ములుగును అభివృద్ధి చేసి చూస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు ములుగుకు ఏం చేశారని ఇక్కడికి వచ్చారని, ఆదిలాబాద్‌లో ఆదివాసీ, బంజారా బిడ్డలను అవమానించారని, ఓటు అడిగేహక్కు రాహుల్, ప్రియాంకాగాంధీకి లేదని పేర్కొన్నారు. సమ్మక్క-సారక్క జాతరకు జాతీయ హోదా గురించి ఇప్పుడు మాట్లాడుతున్నారని, గతంలో 60 ఏళ్లు పాలించినప్పుడు ఎందుకు జాయతీ హోదా ఇవ్వలేదో సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. మీరు ఏది చెబుతే అది నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరని, వారు ఓటుతో తగిన బుద్ధి చెబుతారని పేరొన్నారు. సమావేశంలో మూడు మండలాల ఇన్‌చార్జులు సాంబారి సమ్మారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్, ఎంపీపీ బుర్ర రజితా సమ్మయ్య, జడ్పీటీసీ జీ రుద్రమదేవీ అశోక్, జిల్లా సీనియర్ నాయకులు మల్క రమేశ్, మురళీధర్ రావు, పార్టీ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, ఎంపీటీసీ పోశాల అనితా వీరమల్లు, మాజీ అధ్యక్షుడు కూరెళ్ల రామచారి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

***బీఆర్ఎస్ గెలుపునకు పాటుపడాలి***

ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ గెలుపునకు పాటుపడాలని పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి పిలుపునిచ్చారు. వెంకటాపురంలో మండల అధ్యక్షుడు లింగాల రమణాడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తలు, ఇన్‌చార్జిల సమావేశానికి ముఖ్య అతిథులుగా బడే నాగజ్యోతి, మూడు మండలాల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి ఇంటికి, ప్రతి గడపకు వెళ్లి పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ఇతర పార్టీల వారు బీఆర్ఎస్ మేనిఫెస్టోను కాపీ కొట్టండం హాస్యాస్పదంగా ఉన్నదని అన్నా రు. అనంతరం సమ్మారావు మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో హర్జీనాయక్, డీసీసీబీ డైరెక్టర్ మాడుగుల రమేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.